క్లుప్తంగా

బాల్య వివాహాలతో నష్టం



మహిళలకు అవగాహన కల్పిస్తున్న వీవోఏ

జగిత్యాలరూరల్: బాల్య వివాహాలతో బాలికలు ఆరోగ్యంగా నష్టపోతారని వీవోఏ చంద్రకళ అన్నారు. సోమవారం జగిత్యాల రూరల్ మండలం హన్మాజీపేటలో మహిళా సంఘ సభ్యులకు మహిళ సాధికారత టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. బేటి బచావో బేటి పడావో పథకం, మహిళల హక్కుల గురించి వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ , బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీవో ధనలక్ష్మి, డీహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ



విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాల సిబ్బంది

జగిత్యాల: ఇంటర్ ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ చేపట్టామని, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని ఎస్‌కేఎన్‌ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగభూషణం అన్నారు. సోమవారం కళాశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులకు ఇంటి వద్ద చదివించే వాతావరణం ఏర్పాటు చేయాలని, ఈ మూడు నెలలు విద్యార్థులను కళాశాలకు సక్రమంగా పంపితే రానున్న పరీక్షల్లో విజయం సాధిస్తారన్నారు. విద్యార్థుల్లో ఏవైనా సమస్యలుంటే గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చేందుకు కౌన్సిలర్లను నియమించామన్నారు. తల్లిదండ్రుల సహకారం ఉంటే విద్యార్థులను అభివృద్ధి పథంలో తీసుకెళ్లవచ్చన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు



రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ రఘుచందర్

రాయికల్: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలుతప్పవని డీఎస్పీ రఘు చందర్ సూచించారు. సోమవారం రాయికల్ పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ నిర్వహించి స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, నేరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు. నేరాల నియంత్రణ కోసం కృషి చేయాలన్నారు. ఆయన వెంట రూరల్ సీఐ కృష్ణారెడ్డి, రాయికల్ ఎస్సై సుధీర్ రావు ఉన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన 'మోడల్' విద్యార్థులు



పీహెచ్‌సీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

మల్లాపూర్: మండల కేంద్రంలోని పీహెచ్‌సీని మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పీహెచ్‌సీ డాక్టర్ వాహిని, సీహెచ్‌వో రామ్మోహన్, ల్యాబ్ టెక్నీషన్ ఉమాదేవి, ఇతర సిబ్బంది వివరాలు, వారి విధులు, అందించే సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భూమేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

వెల్గటూర్ : ప్రత్యేక అవసరాల విద్యార్థులపై సమగ్రశిక్ష ఆధ్వర్యంలో విద్యాశాఖ ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి ప్రత్యేకంగా విద్యాబోధన అందిస్తున్నట్లు మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ తెలిపారు. ఈ నెల 3న జరిగిన దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం విద్యావనరుల కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు చిప్ప నందయ్య, మల్లయ్య, మండల పరిషత్ పర్యవేక్షకులు సూర్యారావు, సీఆర్పీలు పాల్గొన్నారు.

కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి





జగిత్యాల, ఇబ్రహీంపట్నంలో ఎంపీడీవోలకు వినతిపత్రాలు ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

జగిత్యాలరూరల్/కథలాపూర్/ఇబ్రహీంపట్నం: తమ సమస్యలను పరిష్కరించాలని సోమవారం పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోలకు వినతిపత్రాలు అందించారు. జగిత్యాల రూరల్ ఎంపీడీవో రమాదేవికి, కథలాపూర్లో ఎంపీడీవో శంకర్‌కు, ఇబ్రహీంపట్నంలో ఎంపీడీవోచంద్రశేఖర్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె కాలం నాటి వేతనం చెల్లించాలని, నాలుగేళ్ల సర్వీసు పూర్తయినవారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, జనరల్‌సెక్రటరీ నరేశ్, ఉపాధ్యక్షులు కొమురయ్య, కథలాపూర్ మండలాధ్యక్షుడు నర్సారెడ్డి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సారంగాపూర్: పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో గంగాధర్, ఎంపీవో శశికుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

జగిత్యాల/ జగిత్యాలటౌన్/ జగిత్యాలరూరల్ /కోరుట్లరూరల్/ధర్మపురి/రాయికల్/కథలాపూర్/మెట్‌పల్లి/ ఇబ్రహీంపట్నం/పెగడపల్లి/ మల్లాపూర్/కొండగట్టు/మేడిపల్లి: కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రం, మండల కేంద్రాలు, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండలాలఅధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జగిత్యాల తహసీల్ చౌరస్తాలో సంబరాలు



కోరుట్లరూరల్: కేక్ కట్ చేస్తున్న నాయకులు



సోనియాగాంధీ గుడిలో జన్మదిన వేడుకలు



ధర్మపురిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



మెట్‌పల్లిలో...

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్





కోరుట్ల, ధర్మపురి పోలీస్ స్టేషన్లలో అరెస్టయిన మాజీ సర్పంచులు

కోరుట్ల/ధర్మపురి/మెట్‌పల్లిరూరల్/మల్లాపూర్ /పెగడపల్లి/ఇబ్రహీంపట్నం: తమ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచులు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారనే సమాచారంతో జిల్లాలో పలు మండలాల్లో మాజీ సర్పంచులను సోమవారం పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేశారు. ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి, మల్లాపూర్, పెగడపల్లి, ఇబ్రహీంపట్నం మండలాల్లోని పలు గ్రామాల్లో మాజీ సర్పంచులను ముందస్తు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టులను వారు వివిధ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

జగిత్యాల: సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 10 నుంచి చేపట్టబోతున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరి పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్‌కుమార్ తెలిపారు.

ఉపాధ్యాయుడిపై దాడి సరికాదు

జగిత్యాల:పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిపై దాడి సరికాదని ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ అన్నారు. ఉపాధ్యాయుడిపై దాడిని ఖండించారు. విద్యార్థిని క్రమశిక్షణలో పెట్టే నేపథ్యంలో మందలించగా అతని తండ్రి ఉపాధ్యాయునిపై దాడిచేయడం సరికాదన్నారు. ఇకపై ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె నోటీసు

సారంగాపూర్/పెగడపల్లి/మల్లాపూర్/వెల్గటూర్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం ఎంఈవోలు, హెచ్‌ఎంలకు సమ్మె నోటీసు అందజేశారు.ఉద్యోగ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈనెల 10న నిరసన దీక్ష నిర్వహిస్తామని, అనంతరం ఈనెల 10 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు పేస్కేలు కల్పించాలని, ప్రతి ఉద్యోగికి జీవిత భీమా రూ.20 లక్షలు, ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలని, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ ఇవ్వాలని మరిన్ని డిమాండ్లతో సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో సీఆర్పీలు, సీసీవోలు, ఎమ్మార్సీ ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎంఈవోకు సమ్మె నోటీసు ఇస్తున్న ఉద్యోగులు

సీఎం కప్ క్రీడలకు క్రీడాకారుల ఎంపిక

జగిత్యాలరూరల్:జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం సీఎం కప్ క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేశారు. ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య, సెక్రటరీ సంతోష్, ఉపాధ్యాయులు రజినికర్‌రెడ్డి, ఫక్రోద్దీన్, పీడీ కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్‌కు విద్యార్థిని ఎంపిక

ఇబ్రహీంపట్నం: మండలంలోని కొమటికొండాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని నక్షిత రాష్ట్ర స్థాయి రాష్ట్రీయ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు హెచ్‌ఎం గడ్డం శ్రీనివాస్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఇటీవల జగిత్యాలలో నిర్వహించిన రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని హెచ్‌ఎం గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

సెమినార్‌లో విద్యార్థి ప్రతిభ

జగిత్యాల: ల్లా కేంద్రంలోని కేజీఆర్ పాఠశాలకు చెందిన కె.లోకేశ్ పటేల్ జగిత్యాలలో జరిగిన జిల్లాయి సెమినార్‌లో అత్యంత ప్రతిభ కనబర్చి కామారెడ్డిలో జరుగనున్న రాష్ట్రస్థాయి సెమినార్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సనత్ అభినందించారు.

• రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

కోరుట్ల: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. పదో తరగతి విద్యార్థి కటుకం సాత్విక. ఏడవ తరగతి విద్యార్థి తోడేటి గణేష్ లు జిల్లా స్థాయిలో నిర్వహించిన ఇన్‌స్పైర్ సోటీల్లో పాల్గొని అవార్డులు సాధించారు. వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరికి జీవశాస్త్రం టీచర్ ఎండీ రహూఫ్ రూ.1000 చొప్పున నగదు అందజేశారు.

• కాంగ్రెస్ నాయకుల సంబరాలు

కథలాపూర్: వేములవాడ మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు పౌరసత్వం చెల్లదని హైకోర్టు తీర్పు ఇవ్వడంతో కథలాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు సోమవారం సంబరాలు నిర్వహించారు. బస్టాండ్ వద్ద టపాసులు కాల్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాయితి నాగరాజు, చెదలు సత్యనారాయణ, ఎం.డీ అజీమ్, నారాయణరెడ్డి, రాజారెడ్డి, బోదాస్ రెడ్డి, నరేశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

• ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

ధర్మపురి: పట్టణంలోని విద్యావనరుల కేంద్రంలో సోమవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు వెంకటరమణ, మధుకర్‌రెడ్డి, ప్రభాకర్, మహేష్ ఎంఎన్‌వో శంకరయ్య, ఐఈఆర్‌పీ స్వప్నలక్ష్మి, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

• కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

జగిత్యాలటౌన్: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ రాష్ట్ర సేవా ప్రముఖ్ కోమల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ సేవాకార్యక్రమాల్లో భాగంగా మహిళలకు కుట్టు మిషన్ కేంద్రాలు,ఉచిత కంప్యూటర్ శిక్షణ, బ్యూటిషియన్ టెక్నాలజీ కోర్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోయిన పద్మాకర్, పట్టణ సేవా ప్రముఖ్ రాజేంద్రప్రసాద్, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్‌కుమార్, జిల్లా కోశాధికారి మామిడాల రాములు, జిట్టవేణి అరుణ్‌కుమార్, మహిళలు పాల్గొన్నారు.

• ఎంపీడీవో మృతి పట్ల సంతాపం

పెగడపల్లి: బుగ్గారం ఎంపీడీవో మామిడి శ్రీనివాస్ అకాల మృతి పట్ల పెగడపల్లి మండల పరిషత్ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, అనూష్, మనీశ్, అజీమోద్దీన్, సుదర్శన్, పంచాయతీ కార్యదర్శులు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

• కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

మెట్‌పల్లి: వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపునకు యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని న్యాయవాది కొమొరెడ్డి కరం సూచించారు. ఇటీవల వివిధ పదవులకు ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులను సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో విజయ్‌ఆజాద్, నాయకులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ పరిధిలోకి ఎల్లమ్మ ఆలయం

మెట్‌పల్లిరూరల్: మండలంలోని వెల్లుల్ల పురాతన ఎల్లమ్మ ఆలయాన్ని ప్రభుత్వం దేవాదాయ శాఖ పరిధిలోకి చేర్చింది. మొదటి నుంచి ఆలయ బాధ్యతలను గ్రామాభివృద్ధి కమిటీ పర్యవేక్షిస్తోంది. ఆలయానికి భక్తులు ఇచ్చే నగదు, ఇతర కానుకలు పక్కదారి పడుతున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లాయి. వాటిని పరిశీలించి ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలో చేర్చుతూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే కోరుట్ల సాయిబాబా ఆలయ ఈవో కాంతారెడ్డికి అదనంగా ఎల్లమ్మ ఆలయ బాధ్యతలను అప్పగించారు.

ఉద్యమ కళాకారుల చలో హైదరాబాద్

జగిత్యాలటౌన్: రాష్ట్ర ప్రభుత్వం అసలైన ఉద్యమ కళాకారులను గుర్తించి సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలని జిల్లాకు చెందిన ఉద్యమ కళాకారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి తమ గళం వినిపించేందుకు ఈనెల 12, 13 తేదీల్లో 'పాటల పల్లకిలో..' పేరిట సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 32గంటలపాటు దగాపడ్డ కళాకారుల డప్పుల మోత కార్యక్రమం నిర్వహించనున్నారు.దీనికి సంబంధించిన పోస్టర్‌ను బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నేర్నాల కిశోర్ తెలంగాణ ఉద్యమ ఫోరం జిల్లా అధ్యక్షుడు జవ్వాజి శంకర్, గంగాధర్‌నాయక్, కూన మల్ల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టులో ప్రజా విజయోత్సవాలు పూర్తి

కొండగట్టు:కొండగట్టు అంజన్న ఆలయంలో ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలు సోమవారం ముగిశాయి. ఆంజనేయ స్వామి వారి ఉత్సవమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, రామభజన చేశారు. కార్యక్రజుమంలో అర్చకులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట, చింతకుంట, పెగ్గెర్ల, అంబారిపేట, గంభీర్‌పూర్ రూట్‌లో ఉదయం, సాయంత్రం ఆర్టీసీ బస్సుల కొరతతో విద్యార్థులు ఫుట్‌బోర్డు ప్రయాణం చేసి గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితంలేదని పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కోరుట్ల నుంచి ఉదయం, సాయంత్రం అదనంగా బస్సుల సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మనోహర్, డీఎం, కోరుట్ల బస్ డిపో సెల్ నంబర్: 9959225928

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

పండగలా ప్రజాపాలన విజయోత్సవాలు

మల్లాపూర్: కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై నిర్వహిస్తున్న విజయోత్సవాలను ప్రజలందరూ పండుగలా నిర్వహించుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మల్లాపూర్‌లో సోమవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భరతమాత కూడలి వద్ద సోనియాగాంధీ జన్మదిన వేడుకలు, ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకుని భారీ కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను గుర్తించి స్వరాష్ట్రాన్ని ఏర్పాటు చేసి తెలంగాణకు తల్లిగా నిలిచింది సోనియమ్మని కొనియాడారు. కార్యక్రమాల్లో కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడపుల పుష్పలత, వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



విజయోత్సవ సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు

ఘనంగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

మెట్‌పల్లి: పట్టణంలో అయ్యప్ప ఆరట్టు ఉత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప ఆలయం నుంచి ఉత్సవమూర్తి విగ్రహంతో దీక్షాపరులు ఊరేగింపుగా చెన్నకేశవనాథ ఆలయం వద్ద ఉన్న కోనేటి వరకు తీసుకవెళ్లారు. అనంతరం అక్కడ చక్రస్నానంతో పాటు పంచామృతాభిషేకం చేశారు. ఆ తర్వాత తిరిగి ఊరేగింపుగా ఆలయానికి తీసుకవచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు.



కొబ్బరి మొక్క అందిస్తున్న గురు స్వాములు

కుస్తాపూర్‌లో సామూహిక పడిపూజ

మల్లాపూర్ : మండలంలోని కుస్తాపూర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం ఆవరణలో సోమవారం అయ్యప్ప సాముహిక మహాపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు,అయ్యప్ప దీక్షస్వాములు, భక్తులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణానికి చెందిన 18వ అయ్యప్ప దీక్షాపరుడు గడెల రాజుస్వామి ఇంట్లో సోమవారం అయ్యప్ప స్వామి పడిపూజ సోమవారం నిర్వహించారు. గురు స్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

•కస్తూర్బాలో పోస్టులకు భారీగా దరఖాస్తులు

సారంగాపూర్:బీర్‌పూర్ కేజీబీవీలో వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు వెల్లువెత్తాయి. మొత్తంగా 308 మంది నుంచి దరఖాస్తులు వచ్చినట్లు ఎంఈవో నాగభూషణం సోమవారం తెలిపారు.

• 11న జగిత్యాలలో జాబ్‌మేళా

కథలాపూర్: జగిత్యాల పట్టణంలోని ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11న జాబ్‌మేళా ఉంటుందని, నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కథలాపూర్ ఎస్సై నవీన్‌కుమార్ సోమవారం తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నిరుద్యోగ యువత జాబ్‌మేళాకు హాజరుకావాలన్నారు.

• విద్యార్థులకు నోట్‌బుక్స్, డైరీలు పంపిణీ

రాయికల్: మండలంలోని మూటపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం రాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టడీ మెటిరియల్, డైరీలను పంపిణీ చేశారు.

• పెన్షనర్స్‌కు సన్మానం

జగిత్యాలజోన్: రిటైర్డ్ ఉద్యోగులకు వివిధ రకాల సేవలందిస్తున్న పెన్షనర్స్ సంఘ సభ్యులు మెట్ట మల్లిఖార్జున్, గుండేటి రవీందర్‌లను సోమవారం పెన్షనర్స్ అసోసియేషన్ సోమవారం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో వోరుగంటి ప్రభాకర్ రావు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

• యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

పెగడపల్లి: టీఎస్ యూటీఎఫ్ పెగడపల్లి మండల కమిటీ ఎన్నికలు సోమవారం మండల కేంద్రంలో జరిగాయి. అధ్యక్షుడిగా గంగం అనిల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా షణ్ముఖచారీ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మహిపాల్‌రెడ్డి, జ్యోతిరాణి, కోశాధికారిగా తిరుపతి, కార్యదర్శులుగా బి. తిరుపతి, మహేశ్, మాధవిరెడ్డి, పద్మ, ఆడిట్ కన్వీనర్‌గా సీఎచ్.శిరీషా, ఎఫ్‌డబ్ల్యుఎఫ్ కన్వీనర్‌గా జరీనా బేగం ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

• ఇసుక దంపుల పట్టివేత

కోరుట్ల: పట్టణంలోని ఎఖీన్‌పూర్-రామారావు పల్లె పరిసరాల్లో అక్రమంగా పెద్ద ఎత్తున నిల్వ చేసిన ఇసుక డంప్‌లు పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ కిషన్ తెలిపారు. ఈ ఇసుక డంప్‌లను త్వరలో వేలం వేస్తామని ఆయన తెలిపారు.

• నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఇబ్రహీంపట్నం : మండలంలోని ఇబ్రహీంపట్నం, గోధూర్, డబ్బా, మేడిపల్లి(వెస్ట్) సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మంగళవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీశ్ తెలిపారు.

• కూరగాయల సాగుపై నేడు వీడియో కాన్ఫరెన్స్

జగిత్యాలఅగ్రికల్చర్: జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస రైతు వేదికలో మంగళవారం ఉదయం 10 గంటలకు కూరగాయల సాగుపై రైతు నేస్తం ఆధ్వర్యంలో ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు వ్యవసాయాధికారి తిరుపతి నాయక్ తెలిపారు.

నేడు శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి కల్యాణం

జగిత్యాలజోన్: జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ గుట్టపై కొలువైన శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి కల్యాణం మంగళవారం జరుగనుంది. ఈ సందర్భంగా స్వామి వారల ఊరేగింపు, భక్తులకు అన్నదానం ఉంటుందని దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.